విషయం విచారించాలనుకున్నదో! అయితే మొన్ననే వాళ్ళ పుట్టింటికి వెళ్ళిందట. ఒక నెల రోజుల్లో వస్తుందట. విచారించకు, త్వరగానే వస్తుందిగా!" అని ఓదార్చింది మనోరమ.

అప్పటినుంచి మనోరమ చాలా రోజులు ఆగాల్సి వచ్చింది. [illegible] ఎవరి వాళ్ళు మళ్ళీ వచ్చేవరకూ [illegible] తను వని మరీ వెళ్ళింది.

తన అత్తవారింట క్లబ్బు మెంబర్లతో రోజూ విచిత్రం తగ్గలేదుగానీ, ఆ రోజు ఇంతకు మరింత ఎక్కువవుతున్నట్లుగాను మనోరమ అప్పటినుంచి తీసుకోదగ్గ జాగ్రత్తలన్నీ తీసుకోవడం మొదలు పెట్టింది!

వీటితోడు దుర్గకు కుట్టుపనులు నేర్పే విషయంలో చాలా ఎంత శ్రద్ధ తీసుకుంది. తోరణాలు, బ్లౌజులు, పిల్లల ఫ్రాకులు, డ్రెస్సులు ఇత్యాదివస్తువుల రకాలు ఎన్ని వున్నాయో, వాటికి ఏయే అదాలు ఎలా తీసుకోవాలో సాధ్యమైనంత త్వరలో దుర్గకు నేర్పడానికి మనోరమ తన విధాల శ్రద్ధ వహించింది.

అందుకు తగ్గట్టు దుర్గ కూడా ఎంతో ఆసక్తి కనబర్చింది. మొదలు పెట్టిన రెండో నాటికే గ్రహించింది. ఆ క్రితం రోజున దుర్గ అసలు తను చేస్తున్న ప్రయత్నాన్ని గురించి కృష్ణమూర్తి అభిప్రాయం ఏమిటో తెలుసుకోవాలనే ఉద్దేశంతో "మీరు కుట్టుపని నేర్చుకోవడాన్ని గురించి ఏమన్నారు, మీ ఆయన?" అని అడిగింది మనోరమ.

"ఏమంటారు! ఇలాంటివాటికి ఆయనేమీ అభ్యంతరం చెప్పరండీ! ప్రతి దానికి తన అనుమతి ఏమిటని కూడా అంటారు. తప్పకుండా నేర్చుకోమన్నారు." అంది దుర్గ సిగ్గుతో లోలోపల నవ్వుకుంటూ.

కృష్ణమూర్తి ఇలా అనడానికి ముఖ్యం ఇంటిదగ్గర ఎంత శ్రద్ధగా సాధన చేసి వుంటుందో!

ఆరోజున కుట్టుమిషన్ ఇంటికి తీసుకు వెళ్ళడానికి దుర్గ చాలా అభ్యంతరం చెప్పింది. "అసలు మీ మిషనుమీద నేర్చుకుంటున్నదే చాలక, మాయింటికి కూడా పట్టుకెళ్ళడమేమిటండీ? తను ఒక మిషన్ కొంటానన్నారు." అంది ఉత్సాహాన్ని కప్పిపుచ్చుకుంటూ.

మనోరమ ఈ మాటలకు ఆశ్చర్యపోయి "ఇప్పుడిప్పుడే కదా. ఎప్పుడు కొనాల్సిందీ, ఎలా కొనాల్సిందీ నేను చెప్తాను. అంతా కొంత కాలం పోనియ్యండి" అంది.

అసలు ఏం జరిగిందో ఇక్కడ కొంచెం వివరించవలసి వుంది.

ఆనాడు సాయంత్రం కృష్ణమూర్తి ఆఫీసు నుంచి వచ్చేసరికి, దుర్గ చాలా హుషారుగా వుంది.

తన ఇంట్లో కుట్టుమిషన్ వుండటం చూసి కృష్ణమూర్తి ఆశ్చర్యపోయాడు. అందులోనూ, ఆఫీసునుంచి కొంచెం హుషారుగా వచ్చాడేమో—మరింత ఆశ్చర్యపోయాడు!

భర్తరాకను దుర్గ గమనించిందో లేదో తెలియదు కాని, మొత్తానికి గమనించనట్లు వుండిపోయింది.

మరి అంత హుషారుగా వచ్చిన కృష్ణమూర్తికి ఎలా వుంటుందో! వెనకగా వచ్చి భార్య కళ్ళు మూసి, ఒక్క ముద్దు పెట్టుకున్నాడు.

"ఉండండి, కాఫీ తెస్తాను!" అని దుర్గ తప్పించుకుని లోపలికి వెళ్ళిపోయింది.

"ఇవా తీసుకురా, ఆ విషయం!" అన్నాడు అపూర్వ ప్రేమైక జీవి కృష్ణమూర్తి.

ఆ తరువాత పావుగంటలో కాఫీ కప్పులో పోసుకు రాగానే, కుట్టుమిషన్ సంగతి ఎత్తాడు.

ఇంత జరిగినప్పుడు, భర్త ఏమన్నాడో మనోరమతో చెప్తూ దుర్గ సిగ్గుపడిపోతూ ఆశ్చర్యపడిపోయింది కూడా.

"తనుతప్పకుండా మిషన్ కొంటానన్నారండీ! మా వాళ్ళకి కొన్ని పనులున్నాయని రాయమన్నారు. ఈ విషయంలో అడ్డు చెప్పడానికి ఏమీ అభ్యంతరం లేదుట!" అంది దుర్గ.

మనోరమ నవ్వింది.

దుర్గ ఒక నాటి మధ్యాహ్నం యథావిధిగా కుట్టుపని నేర్చుకోవడానికి వచ్చేసరికి మనోరమ కొన్ని బొమ్మలు గీసి [illegible] చించి, వాటిని కుట్టమన్నది. కొత్త గుడ్డలు కట్టే అవకాశం లభించేసరికి, దుర్గ తనకేదో ప్రమోషన్ వచ్చినంత సంతోషించింది! చాలా శ్రద్ధగా కుట్టింది. బాగానే వచ్చాయి కూడాను.

దుర్గకు కుట్టుపని ఒక నెలరోజుల లోపల నేర్పగలననే ధైర్యంతో మనోరమ తన బట్టలు కట్టే పనికి పుట్టింటికి వెళ్ళటాని నెలరోజులలో వస్తుందని క్లబ్బులో వాళ్ళతో చెప్పింది. తను అనుకున్న దాని కంటే తొందరగానే దుర్గకు కుట్టుపని వచ్చినందుకు తన సామర్థ్యానికి తానే ఆశ్చర్యపోయింది; దుర్గ చూపిన శ్రద్ధాసక్తులకు తన లోలోపల సంతోషించింది.

మందుల షాపులో ఒక యువకుడు సిగరెట్టు కాలుస్తున్నాడు. మేనేజరు అతనితో చెప్పాడు, "ఇక్కడ సిగరెట్టు కాల్చకూడ"దని.

"ఎందుకు కాల్చకూడదు? ఇప్పుడే ఇక్కడే కొన్నాను గదా?"

"అయితేనేం లెండి. మేము ఇక్కడ ఆముదం కూడా అమ్ముతూ ఉంటాము."

ఇప్పుడు దుర్గ కుట్టిన బ్లౌజులు రెండూ గర్వపడుతూ లీడరుగారి ఏకైక పుత్రిక రమణి!

వట్టి పనితనాన్ని మెప్పుకోవడం స్త్రీ స్వభావానికి విరుద్ధం అని మనోరమకు తెలుసు. అంతేగాక, ఇతరులెవరయినా అలా మెచ్చుకుంటే మెచ్చుకోవచ్చునేమోగాని, రమణి మాత్రం అటువంటి పని పొరపాటున కూడా చెయ్యదని మనోరమ నమ్మకం. అందువల్ల ఇప్పుడు తను తయారుచేయించిన బ్లౌజుల్ని రమణి ఏమి వంక పెంచుతుందోనని మనోరమ భయపడింది.

మనోరమ ఇదిగానే, అప్పటికప్పుడే క్లబ్ రూములోకి పోయి తొడుక్కుని, ఒక్కసారిగా అతిప్రసన్నురాలై, అందరూ చూసేలాగ గిర్రున ఒక్క చుట్టు తిరిగి, "బాగా ఫిట్‌గా వున్నాయండీ!" అంది రమణి.

"బ్రహ్మాండంగా వున్నాయి!" అనుకుంది మనోరమ.

మిగతా వాళ్ళంతా కూడా వేలంవెర్రిగా ప్రశంసించడం మొదలుపెట్టారు.

ఈ బ్లౌజుల మూలాన దుర్గకు మంచి పేరు వచ్చేటట్టు ఒక పనుపడ్డ అని మనోరమ అనుకుంటూనే వుంది. ఇది తానిచ్చిన డబ్బే కాదని ఒప్పుకోక తప్పదని దుర్గను బలవంతాన ఒప్పించ గలిగింది.

క్లబ్బులో చాలామంది కుట్టించుకుంటూ మంటున్నారు. మా ప్రెస్ చేస్తాను. మీరు

వైట్‌డెంట్
దంతక్రిములను
సంహరించే పండ్లపొడి
శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్
లిమిటెడ్, మద్రాసు-30.

